**గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ ఆర్.సుభాష్ రెడ్డి**

**మరియు**

**గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ .ఎ. శంకర్ నారాయణ**

**ఎఫ్.సి.ఎ.నెం.90/2015 మరియు ఎఫ్.సి.ఎ.ఏం.పి.487/2015**

**ఉమ్మడి తీర్పు:-** **(న్యాయమూర్తి ఆర్. సుభాష్ రెడ్డి ద్వారా వెలువరించబడినది)**

కుటుంబ న్యాయస్థానము -కం-V అదనపు జిల్లా మరియు సెషన్సున్యాయమూర్తి, విశాఖపట్నం, తేదీ.29.09.2014న, ఎఫ్.సి.ఒ.పి.నెం.968/2010లో జారీ చేసిన ఉత్తర్వు వలన వ్యధితుడైన అందలి పిటిషనరుచే, కుటుంబ న్యాయస్థానముల చట్టం , సెక్షన్ 19 క్రింద ఎఫ్.సి.ఎ.నెంబరు.90/2015 దాఖలు చేయబడినది.

2. పైన పేర్కొన్న ఉత్తర్వు ద్వారా, హిందూ వివాహ చట్టం, 1956 సెక్షన్ 13(1)(1-ఏ) క్రింద, అప్పీలుదారునికి మరియు ప్రతివాది మధ్య వివాహమును రద్దు చేయవలెనని అప్పీలుదారుడు వేసిన పిటిషన్ను , క్రూరత్వము ఆధారముగా కొట్టివేయబడినది. దీనికి విరుద్ధంగా, ఈ అప్పీల్ దాఖలు చేయబడింది.

3. ఈ అప్పీలు పెండింగులో ఉండగా , సి.పి.సి. ఆర్డర్ 23 రూల్ 3 క్రింద, కక్షిదారులు, అప్పీలును రాజీ షరతులకు లోబడి , పరిష్కరించవలెనని కోరుతూ ఎఫ్.సి.ఎం.పి.నెం.487/2015 ను దాఖలు చేసెను . ఈ పిటిషనుతో పాటు , కక్షిదారుల మధ్య కుదిరిన ఒప్పంద పత్రము దాఖలు చేయబడినది . కక్షిదారులు

వివాదములను పరిష్కరించుకునట్లు మరియు, అప్పీలుదారుడు,రూ.15,00,000/-లు మొత్తమును ప్రతివాదికి చెల్లించుటకు అంగీకరించినట్లు పరిశీలనపై స్పష్టమౌతున్నది.

4. వ్యాజ్యాలు పరిశీలనకు తీసుకున్నప్పుడు , ఇరుకక్షిదారులు వ్యక్తిగతంగా హాజరైనారు మరియు ఆమె , రొఖ్ఖము రూపమున రూ .2,00,000/- మరియు రూ.13,00,000/-లు . బ్యాంక్ చెక్ నెం .000123, తేది.19-09-2015 చెక్కు రూపములో స్వీకరించినట్లు ప్రతివాది-భార్య పేర్కొనెను మరియు అప్పీలును, రాజీ షరతులపై పరిష్కరించవలెనని కోరెను.

5. ఎఫ్.సి.ఏ.ఎం.పి. నెం.487/2015.కు మద్దతుగా దాఖలు చేసిన ప్రమాణ పత్రములోని కారణముల దృష్ట్యా, పేర్కొన్న పిటిషను ప్రార్ధించినట్లుగా అనుకూలంగా పరిష్కరించబడినది.ఆ క్రమంలో , ఎఫ్.సి.ఏ .నెం.90/2015 ను అనుకూలముగా పరిష్కరించుచూ విశాఖపట్నం , కుటుంబ న్యాయస్థానము -కం-V అదనపు జిల్లా మరియు సెషన్సు న్యాయమూర్తి జారీ చేసిన ఎస్ .సి.ఒ.పి.నెంబరు.968/2010లోని ఉత్తర్వు రద్దు చేయబడినది మరియు ఒప్పంద పత్రములో పేర్కొన్న షరతులు - నియమములుపై, పిటిషనరు మరియు ప్రతివాది మధ్య వివాహమును , విడాకుల డిక్రీ ద్వారా ఇరువురి సమ్మతితో వివాహము రద్దు చేయబడినదిఒప్పంద పత్రములోని నిబంధనలు , డిక్రీలో భాగమై ఉంచవలెను .ఖర్చులకు సంబంధించి ఎలాంటి ఉత్తర్వు లేదు.

పెండింగ్ లో ఉన్న ఇతర దరఖాస్తులు ఏదైనా ఉంటే అవి ముగించబడినవి.

ఆర్. సుభాష్ రెడ్డి,

న్యాయమూర్తి

23 సెప్టెంబర్, 2015

ఎ. శంకర్ నారాయణ, న్యాయమూర్తి